
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 11 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08





## స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టికి కృషి

స్వయం సమృద్ధి సాధించాలి

రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష

7



## తల్లుల త్యాగాల స్ఫూర్తికి
# మాస్టర్ ప్లాన్ చిహ్నం

**మేడారం మాస్టర్ ప్లాన్**

**తుదిరూపం దాల్చలేదు**

**ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతిబింబం**

**మంత్రి సీతక్క**



**ములుగు, అక్షిత ప్రతినిధి :** ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా, సమక్క-సారలమ్మ తల్లుల త్యాగాల స్ఫూర్తిని ప్రతిబింబించే మేడారం మాస్టర్ ప్లాన్ డీపీఆర్ ఇంకా తుది రూపం దాల్చలేదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం తగదని హెచ్చరించారు. ఆదివాసీ సంస్కృతి, సమ్మక్క సారాలమ్మ పూజారుల విశ్వాసాలు, లక్షలాది భక్తుల మనో భావాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే డీపీఆర్‌ను ఫైనల్ చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మేడారం పర్యటన అనంతరం మాస్టర్ ప్లాన్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సమక్క-సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల అచంచలమైన తెగువ, వారి పోరాట స్ఫూర్తి ప్రతిఫలించేలా మేడారం మాస్టర్ ప్లాన్ రూపుదిద్దు కుంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో సమ్మక్క సారలమ్మ తల్లుల పూజారుల సూచనలు, రోజురోజుకూ ..మిగతా 2లో

## ప్రతి పేద కుటుంబానికి
# ఇందిరమ్మ ఇళ్లు

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**





**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు ..మిగతా 2లో

## వెట్టి చాకిరి విముక్తికి
# పోరాడిన ఐలమ్మ

**రాష్ట్ర రోడ్లు, భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖల**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

2



## ప్రతి పేదోడికి
# ఇందిరమ్మ ఇళ్లు

**సీసీ కెమెరాలతో నేరాలకు చెక్**

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**జనహిత మార్నింగ్ వాక్ విత్ పీపుల్ భాగంగా పీఏపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే**



**గుడిపల్లి/పిఏపల్లి, అక్షిత ప్రతినిధి:** పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పిఏ పల్లి మండల కేంద్రంలో జనహిత ..మిగతా 2లో

## పారదర్శకంగా గ్రామ పరిపాలనా
# అధికారుల కౌన్సిలింగ్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్‌లు**

**పోస్టింగ్‌ల నిమిత్తం గ్రామ పరిపాలనా అధికారులకు చేపట్టిన కౌన్సిలింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పైరవీలకు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు ..మిగతా 2లో

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## తల్లుల త్యాగాల స్ఫూర్తికి మాస్టర్ ప్లాన్ చిహ్నం

**మొదటి పేజీ తరువాయి...**

పెరుగుతున్న భక్తుల రద్దీని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటివారి ప్రమేయం ఉండదని ఆమె స్పష్టం చేశారు. ఆదివాసీల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఎలాంటి భంగం కలగకుండా, వారి సంప్రదింపులు, మార్గదర్శకాల ఆధారంగానే మాస్టర్ ప్లాన్‌ను ఆమోదిస్తామని సీతక్క స్పష్టం చేశారు. మేడారం మాస్టర్ ప్లాన్ కు రాజకీయాలు ఆపాదించడం సరి కాదన్నారు మంత్రి సీతక్క. మేడారం మాస్టర్ ప్లాన్ పూర్తిగా ఆదివాసీల విశ్వాసం, సంప్రదాయం, భక్తి భావం ఆధారంగా ముందుకు సాగుతుందని, రాజకీయ లబ్ధి కోసం దానిని ఉపయోగించుకోవడం తగదని సూచించారు.

## వెట్టి చాకిరి విముక్తికి పోరాడిన ఐలమ్మ

### రాష్ట్ర రోడ్లు, భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** భూమికోసం వెట్టిచాకిరి, విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో గల క్యాంపు కార్యాలయం( ఇందిరా భవన్) లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎం వి గోనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు



**మొదటి పేజీ తరువాయి...**

అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# వరంగల్ సైనిక్ స్కూల్ త్వరితగతిన ప్రారంభించాలి

### కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి భేటీ అయిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారితో బుధవారం ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సహచర ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. వరంగల్ లో సైనిక్ స్కూల్ ప్రారంభంపై ప్రత్యేకంగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో సైనిక్ స్కూల్ ప్రారంభం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగంలో ప్రోత్సాహం కల్పించడంతో జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుత టి.పి.టి విధానానికి బదులుగా పాత పద్ధతిలోనే సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఎంపీ కోరారు. సైనిక్ స్కూల్ ద్వారా విద్యార్థులు శారీరక, మానసికంగా తీర్చిదిద్దబడతారని, వారిని దేశ సేవలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని తెలిపారు. వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధే తన ధ్యేయం అని ఎంపీ స్పష్టం చేశారు. అంతేకాకుండా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మూసీ ఈసీ నదుల సంగమం సమీపంలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రక్షణ శాఖ మంత్రికి తెలియజేసారు. జాతీయ సమైక్యత గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిలుస్తుందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలు తెలిపారు.

# పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని అన్నారు. జిల్లాలోని 299 క్లస్టర్లలో గ్రామ పరిపాలనా అధికారుల నియామకానికి కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్ష ద్వారా 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు పోస్టింగులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి లో గ్రామాల సందర్శన సందర్భంగా ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయని వీటిని పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. భూ భారతి చట్టం పటిష్ట అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా యంత్రాంగం నుండి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్వీస్ రూల్స్ నోటిఫై చేస్తుందని ప్రమోషన్లు అన్ని ఫలాలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని మంచిగా పనిచేస్తున్న వారిని ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ పద్మశ్రీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి...**



మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులనుహాశంకుస్థాపన చేసి, కళ్యాణ లక్ష్మి చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచిహాస్పందన ఉందన్నారు.

అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అదనపు ఎస్పి తో కలిసి ప్రారంభించారు. ఒక్క నిఘా నేత్రం (సీసీ కెమెరా) వందమంది పోలీసులతో సమానమని వారు పేర్కొన్నారు.కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంట్లోనూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించిన పిఎ పల్లి మండల సీనియర్ నాయకులు, సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్ రెడ్డి ని దేవరకొండ అదనపు ఎస్పీ మౌనికతో కలిసి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ అదనపు ఎస్పీ ,హాప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హొదాల్లో ఉన్న నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేసిన నేరస్తులు

# చట్టం నుండి తప్పించుకోలేరు

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** నేరస్తుని వివరాలు పింగళి నరేందర్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి, వయస్సు 45 సంవత్సరములు, నివాసం నవాబుపేట, మండలం చిగురుమామిడి.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. కేసు వివరాలు తెలియపరుస్తూ ఫిర్యాది గట్టు కృష్ణస్వామి తండ్రి వెంకటయ్య, వయస్సు 55 సంవత్సరములు, కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నకరే కొమ్ముల మధిర గ్రామం పరివేద, తన కూతురు గీత వయసు 21 సంవత్సరాలు తేదీ: 17-12-2012 నాడు ఉదయం నాలుగు గంటలకు ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రానందున చుట్టుపక్కల మరియు బంధువుల దగ్గర వెతికిన ఎలాంటి జాడ కనబడలేదు తేదీ: 18-12-2012 నాడు పరివేద గ్రామ శివారులోని వెల్దండ సాయిలు పత్తి చేనులో చనిపోయి ఉన్నదని తెలియగా ఫిర్యాది వెళ్లి చూడగా గీత వేసుకున్న పాయింట్ తొ ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసి చంపినాడని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంబి .ంచి అన్ని కోణాలల్లో విచారణ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా అత్యాచారం చేసి హత్య చేసినానని నేరం ఒప్పుకున్నాడు, పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. హుస్నాబాద్ సీఐ సదన్ కుమార్ ,తదుపరి పరిశోధన లో టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది.

ఆరోజు నుండి ఈరోజు వరకు సిద్దిపేట 1%ర్% అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఈరోజు 1%ర్% అడిషనల్ డిస్టిక్ %ద% సెషన్స్ జడ్జి శ్రీ వై. జయప్రసాద్ ఇరువురి వాదనలు విన్న తర్వాత పై నేరస్తుని పై నేరం రుజువైన నందున నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, ( యావజ్జీ కారాగార శిక్ష) 1,50,000/- రూపాయల జరిమానా విధించడం జరిగిందిహుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ కోహెడ అభిలాష్ కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు కోర్టులో సాక్ష్యం ఎలా చెప్పాలో సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది.పై నేరస్థునికి జైలు శిక్ష పడడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు, తన వాదనలు వినిపించారు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు కోర్టు కానిస్టేబుల్, శివ ప్రసాద్ కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి లోకేష్ కీలక పాత్ర వహించారుఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# నిప్పు కనిక చాకలి ఐలమ్మ

**అన్యాయాలకు ఎదిరించి నిలబడి పోరాడిన దీరవనితలికలెక్టర్లు ప్రజాప్రతినిధులు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ న్యూశాయంపేట లోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ జిల్లా డాక్టర్ సత్యశారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా లోకానికి పోరాట ప్రతిభకు స్ఫూర్తిగా నిలిచి న్యాయం కోసం తన జీవితకాలం ధైర్యంగా నిలబడ్డ ధీరశాలి మహిళా లోకానికి ఆరాధ్యురాలు చాకలి ఐలమ్మ అని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్ బసవరాజ్ శిరీష శ్రీమన్, సాంబరాజు అంకయ్య, మధు చందర్, రామచందర్, అధికారులు, ప్రజలు పాల్గోన్నారు.

# మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకుడు జెర్కోని రాజు

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీం పట్నం మండల పరిధిలోని కప్ప పహాడ్ గ్రామానికి చెందిన జంగిలి అరుణ్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెర్కోని రాజు బుధవారం జంగిలి అరుణ్ కుమార్ స్వగ్రామం కప్ప పహాడ్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అరుణ్ కుమార్ అకాల మరణం నన్ను ఎంతగానో కలిసి వేసిందని, వారి కుటుంబానికి,వారి పిల్లల చదువుల నిమిత్తం రూ. 30,000/- రూపాయలు ఆర్థిక సాయం వారికి అందించారు. అరుణ్ కుమార్ పిల్లల పై చదువుల కు మును ముందు ఎలాంటి సహాయానికి వెనుకాడనని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి



రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ



పెద్దలు నిట్టు వీరయ్య,జలంధర్ గౌడ్,నూకల అశోక్, శంకరయ్య, యాదయ్య, జంగిలి శివకుమార్, జలంధర్ నాయక్, చనమోని శివ, కిషోర్, శ్రవణ్, సాయి, సన్నీ, నాని, అజయ్,యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# నాటడమే కాదు...సంరక్షించాలి

**దశమి లాబ్స్ ఫార్మా" లో మొక్కలు నాటిన కలెక్టర్**



**చిట్యాల, అక్షిత న్యూస్ :** మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ "దశమి లాబ్స్ ఫార్మా" కంపెనీలో వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అయితే వాటిని సంరక్షించకపోవడం వల్ల అవి ఎండిపోతాయని, అలా కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, అందుకు నిరంతరం మొక్కలకు నీరందించాలని అవసరమైతే డ్రిప్ సౌకర్యం ద్వారా నిరందించాలని, లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని సూచించారు. దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ బాగుందని, పర్యావరణాన్ని కాపాడడానికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు .మొక్కలు నాటడంతోపాటు ,ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలని చెప్పారు. అవసరమైతే కంపెనీలో అందుబాటులో ఉన్న స్థలంలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నల్గొండ లాంటి ప్రాంతానికి ఇలాంటివి ఎంతగానో అవసరం అవుతాయని, ఇందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , దశమి సంస్థ ప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు.

# మహిళా ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ.

**వీరానారి చాకలి ఐలమ్మకు రజక వృత్తి దారుల ఘన నివాళి**



**రామన్నపేట అక్షిత ప్రతినిది,** వీర తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు వీరానారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా కక్కిరేణి గ్రామంలో రజక సొసైటీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా ఎదురునిలిచి పోరాడిన ధీర వనిత అని కొనియాడారు.బాంచన్ దొరా నీ కాల్మోక్త అంటున్న బడుగు జీవులకు బంధుకు పట్టించి పోరాటం నడిపింది, పండించిన పంటను దోచుకుని పోవడానికి వచ్చినా విసునూర్ రాంచంద్రారెడ్డికి ఎదురు నిలిచి ఆంధ్రమహాసభ చొరవతో నైజము సైన్యాలను తరిమింది. ఐలమ్మ స్ఫూర్తితో రజక వృత్తిదారులు రక్షణ కోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్న ఉప్పలయ్య, రజక సొసైటీ అధ్యక్షులు నడిగోటి పాండు, గుండపురి యాదయ్య, నడిగోటి రమేష్, బాసాని స్వామి, బాసాని సతీష్, నర్సింహా, నడిగోటి మారయ్య, నడిగోటి లింగయ్య తదితరులు పాల్గొనంగా అనంతరం గ్రామ పంచాయతి కార్యదర్శి బాదే చంద్రశేఖర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కన్నెబోయిన బలరాం, వేముల సైదులు,పిట్ట రాంరెడ్డి, కన్నెబోయిన యాదయ్య తదితరులు ఐలమ్మకు నివాళులార్పించి పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజలకు జవాబు దారి తనం వహించాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10, అక్షిత న్యూస్: ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ తనం వహించాలని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు కావస్తున్నా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. రైతులు కష్టం చేసి వాళ్ళ డబ్బులు పెట్టి కొంటాం అంటే కూడా యూరియా దొరకడంలేదన్నారు. ఈ ఫార్ములా రేస్ పనికి మాలిందని, ఈ డైవర్షన్ ఫార్ములానే ఒక ఫాల్స్ అని, ఒక పూట మీడియాలో ఉంటే ఉండొచ్చు కానీ శాశ్వతంగా తెలంగాణ ప్రజలకు నీవు ద్రోహివి గా మిగిలి పోతావన్నారు.

## వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



సత్తుపల్లి, అక్షిత న్యూస్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం కాకర్లపల్లి గ్రామంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి పార్టీ హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకిరికి, దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్తో సాగిందన్నారు. నాటి వీర తెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనంధరావు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బండి వేలాద్రి, కావూరి వెంకటేశ్వరరావు, వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, కేళోతు బిక్షం, సమీనా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి



సత్తుపల్లి, అక్షిత న్యూస్ : తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మహిళలకు స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి సభ అఖిలభారత మహిళా సంఘం (ఐద్వా ) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామంలో ఆంగోతు చిట్టెమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యులు వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, కిష్ట లక్ష్మి, చల్లపల్లి వెంకటలక్ష్మి, రాజేశ్వరి, ఫరీదా, సామ్రాజ్యం, కుమారి, రాజ్యం, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలి

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంత్రి తుమ్మలను కలిసిన ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకవర్గం**

**స్థలం కొనుగోలు చేసుకునేందుకు కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి.**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకవర్గం – వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వినతి పత్రం అందించింది. సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు నాయకత్వంలో ఉపాధ్యక్షుడు ఎం. లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి రవీంద్ర బాబు, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్, డైరెక్టర్ కమలాకరా చార్య బుధవారం వ్యవసాయ, సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును కలిసి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు – తాజా సుప్రీంకోర్టు తీర్పు– ప్రస్తుత పరిస్థితులను విన్నవించారు. 1964 ఏర్పడిన సంఘం ఇప్పటి వరకూ మూడు కాలనీలను ఏర్పాటు చేసుకొని వందలామంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించిందని, మరో కాలనీ ఏర్పాటు కోసం 30 ఏళ్లుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని మంత్రికి వివరించారు. అయితే ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న వెయ్యి మంది నాన్ అలాటీస్ జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చెయ్యడానికి జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. ప్రస్తుతం కొంత సొసైటీ నిధులు, సభ్యుల నుంచి కూడా కొంత నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేయాలన్న జనరల్ బాడీ తీర్మానించిన విషయాన్ని మంత్రి దృష్టికి అధ్యక్షుడు గోపరాజు తీసుకువచ్చారు. ఈమేరకు సొసైటీ అధికారులకు దరఖాస్తు కూడా పెట్టుకున్నామన్నారు. వెయ్యిమంది నాన్ అలాటీస్ కోసం స్థలం కొనుగోలు చేసేందుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి ఇప్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ సొసైటీ లో ఉన్న వెయ్యి మంది జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలని కోరారు. హౌసింగ్ సొసైటీలకు, జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, స్థలం కొనుగోలుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మరోవైపు గోపనపల్లి, జూబిలీహిల్స్ లో ఉన్న జర్నలిస్టు కాలనీల్లో సొసైటీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా మంత్రికి వివరించారు. గోపనపల్లి జర్నలిస్టు కాలని ఫేజ్ త్రీ లో మంచినీటి, డ్రైనేజీ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఇటీవల మేనేజింగ్ కమిటీలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. కో ఆపరేటివ్ నియమ నిబంధ నల ప్రకారమే సొసైటీ పాలకమండలి ముందుకు వెళ్తోందని మేనేజింగ్ కమిటీ తెలిపింది.

## మహిళల ఆర్థికంగా ఎదగాలి ఎమ్మెల్యే నాయిని

**స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు రాణించాలి**



వరంగల్, అక్షిత బ్యూరో: హనుమకొండ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 6 వ డివిజన్ బొక్కల గడ్డలో గల ఐడియల్ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఏడాది కాలంగా వృత్తి నైపుణ్యత కోసం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ లను అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు,శిక్షణ తరగతుల నిర్వహణ కట్టు మిషన్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సాధికారత లక్ష్యంగా చాలా పథకాలను ప్రవేశపెట్టిందని,ఎన్నో నూతన కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

పట్టణ గృహిణులకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.మహిళలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచించారు.శిక్షణ తీసుకుంటున్న ప్రతి మహిళా ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభలను నిరూపించుకోవడం చాలా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్ ఉల్లా బేగ్,మాజీ కార్పొరేటర్ అబూబకర్,డివిజన్ అధ్యక్షులు శివాజీ, సిరాజ్ అహ్మద్,అబ్దుల్ కలీం, ఖైరున్ నస్రీన్ సప్దర్ బాబా,మీర్జా చిష్టి ,అబ్దుల్ జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



కొండమల్లేపల్లి అక్షిత ప్రతినిధి : కొండమల్లేపల్లి మండల పరిధిలో గల నాలుగు రోడ్ల కూడలిలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతివేడుకల ను రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు, ఐలమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకం గా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మఅని,హక్కుల కోసం కొట్లాడే వారికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలు స్తుందని,ఐలమ్మ చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచి అని,ఆమెను గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి,పీఏపల్లి మాజీ వైస్ ఎంపీపీఅర్వపల్లి సరిత నర్సింహా,గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రామావత్ లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ జగన్,మాల్ మార్కెట్ డైరెక్టర్ కె. వెంకటేష్,అందుగుల లింగయ్య,బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్,శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను,వస్కుల శ్రీను,రజక సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు,గౌరవ అధ్యక్షులు భూతరాజు సత్తయ్య స్వామి, ఉపాధ్యక్షులు భూతరాజు దాసు, ప్రధాన కార్యదర్శి భూతరాజు రాజు, యాదయ్య,శ్రీను, సైదులు,అంజ నేయులు, నరసింహా,అంజన్ కుమార్,సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15 న ఎంజీ యూనివర్సిటీకి గవర్నర్ రాక



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ఈ నెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ



కోసం యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు. రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు. అంతకు ముందు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల్ రవి మాట్లాడుతూ ఈనెల 15 న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో భాగంగా ఉదయమే స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాథమిక సమాచారం మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పిహెచ్ డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని,రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ఎలక్ట్రిసిటీ డిఈ నదీం అహ్మద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి

# 79 ఏళ్ల వృద్ధురాలికి అరుదైన శస్త్ర చికిత్స అందించి కాపాడిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 79 సంవత్సరాల వృద్ధురాలు మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు శరీర నొప్పులు కరోనరీ ఆర్టరీ వ్యాధి డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 రక్తపోటు బ్రోన్నియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించింది. విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ లో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు. హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని అధిక రక్తపోటు కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని 2డి ఎకో ఏబిసి సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు. ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐవి యాంటీబయాటిక్స్ నెబ్యులైజేషన్ నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ ఇన్సులిన్




ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని పల్మనాలజీ కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు . మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు. పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని సకాలంలో చికిత్స అందించడం అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము. తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని అన్నారు.గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ సోమాజిగూడ మలక్ పేట హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు చురుకైన నాయకత్వం బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది.అరుదైన సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది.యశోద గ్రూప్ మెడిసిన్ సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వమే సహాయం..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నంగునూర్ మండలం రాజగోపాల్ పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం మోడీ డబ్బులు ఇస్తున్నారని ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ముక్క అనిల్ మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో నాలుగు కోట్ల ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు కట్టించారనీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రతో ఇందిరమ్మ పేరు పెట్టిన మోడీ ప్రభుత్వం ప్రతి ఇంటికి 1.11 లక్షలు ఇస్తుంది దాంతోపాటు ఇంకో 15 వేల రూపాయలు ఆదా అయ్యేందుకు సిమెంటు స్టీల్ పై జిఎస్టి తగ్గించి మేలు చేసింది అంటే ప్రతి పేద ఇంటికి మోదీ 1.26 లక్షలు ఇస్తున్నట్టు పేద ప్రజలను ఆదుకునే పార్టీ బిజెపి పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పిడుగుపాటుకు గురై యువకుడు మృతి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** సత్తుపల్లిమండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ భాషా, కాంతం దంపతుల కుమారుడు ధారావత్ మహేష్ (చిన్న మహేష్) పిడుగుపాటుకు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. వీరితో పాటు షేక్ చాంద్ పాషా, అద్దంకి అనిల్ కుమార్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, గుంద్ర రఘు, మేకల నరసింహారావు, మిద్దే శ్రీను తదితరులు పరామర్శించారు.

# రైతులకు అండగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** బాటసింగారం పండ్ల మార్కెట్ ను బుధవారం తెల్లవారుజామున అధికారులతో కలిసి సందర్శించారు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసింగారం పండ్ల మార్కెట్ కు వచ్చే వివిధ రకాల పండ్ల దిగుమతులను, అదేవిధంగా చెక్పోస్టులలో వచ్చే వాహనాల విధానంను పర్యవేక్షించామని పేర్కొన్నారు. పండ్లను తీసుకువచ్చే రైతులతో దిగుమతులను దించే హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ చారి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాటపై ఇసుకేస్తే రాలనంత ట్రాక్టర్లు

### రైతన్నల పంట పొలాలు సర్వనాశనం

### బాటలేక పశువుల,బర్ల,గొర్లకు పంట పొలాలే మేతకు దారి



**నాగారం అక్షిత న్యూస్ :-.** మండల పరిధిలోని పేరబోయిన గూడెంలో రైతులు కంటతడి పెట్టుకుంటు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ పంట పొలాలు మా జీవనాధారం, కానీ పశువులు, బర్లు,గొర్లు మేతకు వెళ్లే మట్టిబాటపై ఇసుక ట్రాక్టర్లు ఇసుక వేస్తే రాలనంత పెద్ద మొత్తంలో బాటపై నిలిచి ఉండడంతో పశువుల బర్ల గొర్లకు పంట పొలాలే దారి అయినాయని రైతులు వలపోస్తున్నారు. ప్రతిరోజు వందల ట్రాక్టర్లు నడవడంతో మూగజీవాలు మేతకు వెళుతున్న సందర్భంలో ట్రాక్టర్ల చప్పుడుకు, ఆరన్ల మోతకు, మూగజీవాలు చెల్లాచెదురై వరి పంటలపై పడి తింటే వరి పంటలు నాశనమైపోతున్నాయని కన్నీటి బాధతో తెలుపు తున్నారు. ఇలా వరి పంటలు పశువుల తాకిడికి ఆగమైతే ఇక మేం ఎలా బ్రతకాలి అని ఆర్తనాదం చేస్తున్నారు. రైతు బలహీనుడే కాబట్టి ఇలా దందా నడిపిస్తున్నారని వాపోయారు. రైతుల జీవనోపాధి వరిపంటే అయినందున దానిని కాపాడే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. ఇకనైనా ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు మాపై దయవుంచి ఇసుక ట్రాక్టర్లను సరైన క్యూ పద్ధతిలో నడపాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దొడ్డి కిరణ్, దొడ్డి ప్రేమయ్య, మద్దూరి బిక్షం, గంధమల్ల భాస్కర్, దొడ్డి సాల్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గడీలకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ



**వరంగల్, అక్షిత బ్యూరో:** దొరలకు, గడీలకు వ్యతిరేకంగా పోరాడి భూ విముక్తి పోరాటం జరిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి నాయకుడు నార్లగిరి రామలింగం అన్నారు. కాజీపేట చాకలి ఐలమ్మ సెంటర్లో  చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాకముందు దొరలకు గడియలకు రజాకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి లక్షలాది ఎకరాల పేదల భూములను న్యాయ స్థానాల ద్వారా గెలిపించుకొని పేద ప్రజలకు అందించిన గొప్ప మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నూతనకంటి ఆనందం, నాట్లగిరి రమేష్, యాదగిరి, వివిధ పార్టీల నాయకులు, ఆటో యూనియన్, భవన నిర్మాణ సంఘం, హమాలి యూనియన్ ,రజక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి:** అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో  ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:** మండల రజక సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి , వివిధ కులసంఘ నాయ కులు, బీసీ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక ఉద్యమ  నాయకులు, రజక సంఘం నాయకులు కలిసి పూలమాలలతో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారులు మాట్లాడుతూ నిరంకుశత్వానికి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల నాయకురాలు చాకలి ఐలమ్మ భూస్వామ్య దోపిడీదారులు 1940 సంవత్సరంలో 45 ఎకరాల భూమిని దొరల చేతుల్లో పెట్టుకొని అణగారిన వర్గాల బడుగు బలహీన వర్గాల ప్రజలను అనేక రకాల పనుల కోసం వెట్టిచాకిరి చేయించుకునేవారు ఎవరైతే వారి యొక్క పనులకు రాకపోతే వారి మీద అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేవారు చాకలి ఐలమ్మ ఎవరి దగ్గర పెట్టి చాకిరి చేయకుండా ఎవరి దగ్గర గులంగిరి చేయ కుండా వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని వ్యవసాయాం చేస్తుంటే దాని చూసి ఓర్వలేక చాకలి ఐలమ్మ పై భూస్వామ్య పెత్తందారులు యొక్క అనుచరులు ఐలమ్మ వ్యవసాయం చేస్తున్నటువంటి దగ్గరికి వచ్చి పంటను గడికి పంపించాలి లేకపోతే మీ యొక్క కుటుంబాన్ని మిమ్ములను ఇబ్బందులకు గురి చేస్తామని చెప్పి వారిని బెదిరించడం జరిగిందని అన్నారు . భూమి మాది, పంట మాది, మీరెవరు అని కొంగు నడుము చుట్టుకొని కొడవలి చేత పట్టుకొని గర్జించిన వీరనారి చాకలి ఐలమ్మని అన్నారు. వారు జీవించి ఉన్నంతవరకు బడుగు బలహీన వర్గాల కోసం, అణగారిన వర్గాల పక్షాన నిత్యం పోరాడుతూ ఒక ధైర్యంగా నిలిచినటువంటి యోధురాలు సాకలి ఐలమ్మని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణం ,అదేవిధంగా ఈరోజు భూ సంస్కరణలు రావడానికి కారణం చాకలి ఐలమ్మ అని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఏదైనా జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని, వారి యొక్క జీవిత చరిత్రను పాఠ్యాం శంలో చేర్చాలని, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులు దామర శ్రీనివాస్, సామాజిక తెలంగాణ మాహసభ రాష్ట్ర కన్వీనర్ కొత్త గట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సామాజిక ఉద్యమకారులు కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్, కడెం లింగయ్య, గిలకత్తుల రాము గౌడ్,ఎల్లంల యాదగిరి, చేను శ్రీనివాస్, వంగరి బ్రహ్మం, మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, చింతకింది మురళి, చింతకింది సోమ నారాయణ, సుంకరి కిరణ్, కుమార్ ముద్దంగుల యాదగిరి, గూడూరు వెంకన్న, కడారి లింగయ్య, శ్యామల రమేష్,సోమరాజు, చిర్ర బోయిన హనుమంతు, నాతి పరమేష్, కొండ సోమయ్య, పాలబిందెల శేఖర్, దయా యాదవ్, కొత్తగట్టు యాదగిరి, ఎర్ర గణేష్, జేరిపోతుల యాదగిరి, మిట్టపల్లి లక్ష్మి, యాదమ్మ, చిత్తలూరి సోమయ్య,మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న, వాడపల్లి సోమ నరసయ్య, పులిమాటి వెంకన్న, ఆమనగంటి సత్యనారాయణ నలుగురి రమేష్, పులిమామిడి బిక్షం, ఆమనగంటి నరసయ్య పులిమామిడి మల్లయ్య పులిమామిడి యాకయ్య, పులిమామిడి పరశురాములు, పులిమామిడి ఎల్లయ్య పులిమామిడి నరేష్, దామెర జల్లయ్య, పులిమామిడి వీరయ్య, ఆమనగంటి రాము, ఆమనగంటి కృష్ణ, మడి పెద్ది ఉప్పలయ్య, మడిపెద్ది యాకయ్య, మడిపెద్ది అంజయ్య, వడ్లకొండ కృష్ణ, చెరుకు నరసయ్య, దామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా  కొరివి రవి, పి లక్ష్మయ్య ఎన్నిక

### ఘనంగా సన్మానించిన మండల యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇబ్రహీంపట్నం మండలం నుండి కొరివి రవి ,  పి లక్ష్మయ్య  జడ్పిహెచ్ఎస్ ఆదిభట్ల  అవార్డు స్వీకరించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తదితరుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడ గ్రామానికి చెందిన కొరివి రవి  గత 23 సంవత్సరాలుగా మండలంలోని నాగన్ పల్లి, ఇబ్రహీంపట్నం పాఠశాలలో పేద విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు.నిరంతరం విద్యా ర్థుల అభివృద్ధికి పాటుపడతారు, మంచి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందారు. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అదేవిధంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఉత్తమ అవార్డు లభించింది.ఈ కార్యక్రమంలో, పి లక్ష్మయ్య  35 సంవత్సరాలుగా విద్యార్థులను ఉపాధ్యాయులుగా పోలీస్ ఆఫీసర్గా, గ్రూప్ ఆఫీసర్గా తీర్చిదినారు.





ప్రస్తుతం ఆదిభట్ల పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు ఎంఈఓ హీరియా నాయక్, టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష





ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ , జహీర్ ఆజాద్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సలువాల నరసింహ ఘనంగా సన్మానించడం జరిగింది.

# స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టికి కృషి

**స్వయం సమృద్ధి సాధించాలి**

**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష**








**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా వినూత్న ఆలోచనలు, పద్ధతులతో స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. కేంద్ర,రాష్ట్రాల నుండి వచ్చిన గ్రాంట్ ల తో పాటు అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఏం.రమేష్

రమేష్, సంకిపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,నాగర్ కర్నూల్ కలెక్టర్ బధావత్ సంతోష్,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,గద్వాల కలెక్టర్ బి. ఎం సంతోష్,నారాయణ పేట అదనపు కలెక్టర్ రెవెన్యూ లు జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు,

స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటగా రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు స్వయం పాలన సంస్థలు అని,స్థానిక సంస్థలు పరిపుష్టం చెంది ప్రజలకు సమర్థంగా వసతులు,సేవలు కల్పించాలని,ఇందుకు స్థానిక సంస్థల అధికారులు మంచి అవకాశంగా బావించి అంకిత భావంతో సేవలు అందించాలని కోరారు.సమాజ మార్పుకు, సమాజ చైతన్యం కు కృషి చేయాలని అన్నారు. ఘన,ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు అవలంబించి మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆదర్శంగా రూపొందాలని సూచించారు. ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణలో మధ్య ప్రదేశ్ ఇండోర్ లో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులు ఫైనాన్స్ కమిషన్ అధ్యయనం చేస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీలు తడి,పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి మహిళా సంఘాల ద్వారా విక్రయించ వచ్చని,తద్వారా ఆదాయంతో పాటు,భూ సారం తగ్గుతుందని అన్నారు.చికెన్ వ్యర్థాలు మూడు, నాలుగు పంచాయతీలు కలిపి క్లస్టర్ లాగా టెండర్ వేసి వచ్చిన ఆదాయం ను జనాభా ఆధారంగా పంచుకోవచ్చని తెలిపారు.సోలార్ ఎనర్జీ ద్వారా కూడా ఖర్చు తగ్గించవచ్చని అన్నారు

ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరించాలని అన్నారు.. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నా రెడ్డిలి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ పురాతనమైనది.

రాజీవ్ గాంధీ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా అధికారాలు బదలాయించి వికేంద్రీకరణ చేశారని అన్నారు. గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్,జిల్లా ప్రజా పరిషత్ మూడంచెల వ్యవస్థ ఏర్పాటు జరిగిందని అన్నారు.జి.పి.కి కేంద్రం నుండి నేరుగా నిధులు వస్తున్నాయి అన్నారు. ప్రణాళిక ప్రకారం నిధులు ఖర్చు చేయాలని అన్నారు. గ్రామం లో అవసరాలు ఎన్ని తీరాయి.ఇంకా ఏమి చేయాలి గ్రామం కు మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు.ప్రాధాన్యత ప్రకారం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు

**ఏంఎల్ సి కూచుకుల్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ**

గత 10 సంవత్సరాల్లో కొత్త మండలాలు,గ్రామాలు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు చాలా చోట్ల భవనాలు,సిబ్బంది లేరని తెలిపారు. సీనరేజ్,స్టాంపు డ్యూటీ రాష్ట్ర ప్రభుత్వానికి పోతున్నట్లు,స్థానిక సంస్థలకు రావటం లేదని అన్నారు.జి.పి.లకు నిధులు రావాలని తెలిపారు.

**కమీషన్ సభ్యులు**

సంకిపల్లి సుధీర్ రెడ్డిలి మాట్లాడుతూ 500 జనాభా ఉన్న తండాలను జి.పి.లు గా గత ప్రభుత్వం చేయడం జరిగిందని,ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు.స్థానిక సంస్థలలో పని చేస్తున్న అనుభవం ఉన్న అధికారులు స్థానిక సంస్థల ఆదాయ వనరులు పెంచేందుకు తమ సలహాలు,సూచనలు అందించాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ శ్రీమతి కాత్యాయని,మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాగర్ కర్నూల్ స్థానిక సంస్థల కలెక్టర్ దేవ సహాయం, వనపర్తి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య , గద్వాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,ఉమ్మడి జిల్లా జడ్.పి.సి ఈ ఓ.లు, డి.పి.ఓ.లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎం.పి.డి. ఓ.లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక రవాణా

**అక్రమ ఇసుక రవాణ చేసే వారిపై కఠిన చర్యలు**

**తాసిల్దార్ మనిధర్ .**




**అశ్వాపురం/ అక్షిత న్యూస్.** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక రవాణా కల్పించేందుకు తహశీల్దార్ అశ్వాపురం మనిధర్ మంగళవారం గ్రామపంచాయతీ సెక్రటరీలు, ట్రాక్టర్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పంచాయతీ సెక్రటరీల ద్వారా ఇసుక కూపన్లు మంజూరు చేసి ఉచిత రవాణా సదుపాయం కల్పించబడుతుంది" అని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా లేదా అధిక వసూళ్లకు పాల్పడితే ట్రాక్టర్ యజమానులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మనిధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జానయ్య**



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల మండలం రేపాల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి సాకలి ఐలమ్మ 40 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సోమపంగు జానయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట అమరుల వీరులను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ జిల్లా కమిటీ సభ్యులు గట్టా వెంకటేశ్వర్లు. సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా. మాజీ శాఖా కార్యదర్శి. పేరెల్లి వెంకన్న. పార్టీ సభ్యులు గండు సురేష్. మాతంగి తిరుపతయ్య. ఎర్ర రవి. పొనుగోటి నాగరాజు. గోగిరెడ్డి ఇంద్రసేనారెడ్డి. గండు వెంకన్న. సోమపాగు వెంకన్న. సామాజిక సేవకులు పేరెల్లి బాబు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు?

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
గురువారం | 11 | సెప్టెంబర్ | 2025

## జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదు

**యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి**

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**



**తుంగతుర్తి, అక్షిత ప్రతినిది .** జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని స్వయం ఉపాధి తోనూ రాణించవచ్చని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సుంకరి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న హెల్త్ ప్లస్ రక్తపరీక్ష కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపేందర్, కటకం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్ పరిధిలో వరుస చైన్‌స్నాచింగ్‌లు

**గంటలోపే రెండు ఘటనలు**




**అక్షిత న్యూస్ / గాజులరామరం :** ఉదయం వాకింగ్ ముగించుకొని ఇంటి వైపు బయలుదేరిన బాలమణి (60) దుండగులు దాడి చేశారు. బైక్‌పై దూసుకొచ్చిన ఇద్దరు చైన్‌స్నాచర్లు క్షణాల్లోనే ఆమె మెడలోని ఐదు తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ కే.వీ రెడ్డి నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది , అకస్మాత్తుగా జరిగిన ఈ దొంగతనంతో బాధితురాలు షాక్‌కు గురైంది. సుమారు అదే సమయంలో మరో ఘటన పేట్ బషీరాబాద్ పరిధిలోని ఎన్‌సిఎల్ కాలనీ బస్ స్టాప్ వద్ద బస్ కోసం వేచి ఉన్న ఓ యువతిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు గొలుసు లాక్కునే ప్రయత్నం చేశారు. అయితే గొలుసు తెగిపోవడంతో దాన్ని వదిలేసి అక్కడినుంచి పారిపోయారు. గంటలోపే ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస చైన్‌స్నాచింగ్‌లతో ప్రజల్లో భయం నెలకొంది. పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు పరిశీలించి, ప్రత్యేక తనిఖీలు చేపట్టి, అనుమానాస్పదుల కదలికలపై నిఘా పెంచారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేసేందుకు సిద్ధం కావాలి**

**వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల మండలం కలకోవా గ్రామంలో నిర్వహించిన వికలాంగుల పరిరక్షణ సమితి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేసేందుకు మునగాల శ్రేణులు సిద్ధం కావాలని ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేయాలని పేర్కొన్నారు ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సమయాలలో తెలంగాణ స్థానిక ఎన్నికల్లో జనాభా తమాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల నుంచే వికలాంగులకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 4016రూపాయలు పింఛను 6000 పెంచుతామని ఆర్టీసీ బస్సులు వికలాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని ఆమె ఇచ్చి వికలాంగుల ఓట్లను వేయించుకొని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు కామారెడ్డి సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు స్వాతంత్ర భారత అవనిలో ఏళ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కల్పించేందుకు ఎందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావడం లేదో వికలాంగులకు సమాధానం చెప్పాలని రిజర్వేషన్ కల్పించే అంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈ దయ్య బాబు మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి సంఘం నాయకులు ఆరూరి బాబు బందారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

**బిఆర్ఎస్ నాయకులు షేక్ నహీం**



**కోదాడ అక్షిత ప్రతినిధి** తెలంగాణ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన కోదాడ పట్టణంలో మునిసిపాలిటీ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకరి నుండి విముక్తి కోసం ఆనాటి కడివెండి సంస్థానం దొర పై తిరుగుబాటు చేసి తనకున్న మూడు యకరాల భూమిపై కన్నేసిన కడివెండి దొరను ఎదిరించి "దున్నే వాడికే భూమి కావాలని" నినాదంతో ఆనాటి ఉద్యమానికి, భూ పోరాటానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. తెలంగాణ మహిళ తిరగబడితే ఎలా ఉంటదో ఆ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వీర యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఆమె చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నేటి యువత పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, బొజ్జా గోపి, సంపెట ఉపేందర్ గౌడ్, జాని ఆర్ట్స్ , కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, మహ్మద్ షాకీర్, పొదిల క్రాంతి, గంధం శ్రీను, షేక్ నాగుల్ మీరా, షేక్ నిస్సార్, షేక్ జాని, షేక్ దస్తగిరి, జి.చిట్టిబాబు, గుంజ సైదులు, చీమ సోమేష్ తదితరులు పాల్గొన్నారు

## బహుజన హక్కుల పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ



**వరంగల్, అక్షిత బ్యూరో:** చాకలి ఐలమ్మ పోరాటం ఒక వర్గానికి చెందినది కాదని పేద అట్టడుగు దళిత బహుజన వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి సూచిక నిలుస్తుందని బహుజన చాకలి ఐలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రావుల సుదర్శన్ అన్నాడు. హనుమకొండ భద్రకాళి చెరువు కట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి శుభ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వాదిగా పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేసి దురస్వామ్యానికి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలతో తనదైన శైలిలో ఆత్మగౌరవ హక్కుల సాధన కోసం పోరాటం చేసి విజయం సాధించిన చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి ఆనంద్ విజయ్ కుమార్ అశోక్ రాజు శంకర్ వివిధ కార్మిక సంఘాల నాయకులు రజక సంఘం నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.